53

7/8-09-2003 ఆంధ్రా అకాడమీ ఆఫ్ ఆర్ట్స్-రాష్ట్రస్థాయి పదమ్ము
(మినిస్ట్రీ ఆఫ్ టూరిజం & కల్చర్ + డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్)



# జానపద కళలు
## (చిత్రకళ)

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

**Er. కొత్తపల్లి బంగార రాజు**

( రారాజు )

**నటాలి**

(Experimental Theatre Centre)

ప్రచురణలు

# చిత్రం - విచిత్రం !

నేను ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అయి, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ, డ్రాయింగ్ లోయర్, టెక్నికల్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి 8 పరీక్షలు ప్రేవేటుగా సాధన చేసి పాస్ అవడం చిత్రం అయితే రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొనడం విచిత్రం!

చిన్నప్పుడు గీతలు గీస్తేనే ఆకారాలు ఏర్పడి ఏదో ఒక రూపం సంతరించు కుంటుంటే, చిత్రంగానే ఉండేది. అభిరుచి కలిగింది. ఏవో బొమ్మలు గీస్తుంటే సన్నిహితులు మెచ్చు కుంటుంటే ఏదో సృష్టించేస్తున్న ఆనందం కలిగేది.

పాఠాల్లో అంటే సైన్స్, లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ మొ॥ అనేక సందర్భాల్లో బొమ్మలు గీయవలసి వచ్చేది. చదువుల్లో బొమ్మలు గీయవలసిన అవసరం ఉంది. అవి తప్పవు. 10 వ తరగతిలో '**<u>జంతుశాస్త్రం</u>**' అన్న సైన్స్ పాఠం యొక్క పదాన్ని జంతువుల బొమ్మలతోనే రాశాను. అప్పటి మా సైన్స్ మాష్టారు (శ్రీకృష్ణ ప్రసాద్) ఎంతగానో మెచ్చుకొన్నారు.

నేను ఎస్.ఎస్.ఎల్.సి. వరకూ పాలకోడేరు ఉన్నత ఉన్నత పాఠశాలలో చదివాను. ఒక్క ఇంగ్లీషు సబ్జెక్ట్ తప్ప తక్కిన అన్నిసబ్జెక్ట్స్‌లోను మా క్లాస్‌లో ఒకటి,రెండు, మూడు స్థానాల్లోనే పరీక్షల్లో మార్కులు సంపాదించాను. స్కూల్‌కు ఎప్పుడు ఎగగొట్టలేదు. సుమారుగా వందశాతం హాజరయ్యేవాడిని.

ప్రముఖ చిత్రకారులు శ్రీ చల్లా కోటివీరయ్య గారు హైస్కూల్‌లో మాకు డ్రాయింగ్ టీచర్‌గా ఉండేవారు. మాకు ఎంతగానో చిత్రకళను నేర్పేవారు. నేను వేసిన బొమ్మలను దిద్దేవారు. సందర్భాన్ని బట్టి మెచ్చుకొనేవారు. మా గురువులు శ్రీ చల్లా కోటివీరయ్య, శ్రీఇందుకూరి సూర్యనారాయణ రాజు (మా తెలుగు మాష్టారు) గార్లతో కలసి పాలకోడేరు జూ॥ కాలేజీలో సన్మానం పొందడం నా అదృష్టం! ఇదీ నాకు చిత్రమే!

మా తెలుగు మాష్టారు నేను చదువుకున్న హైస్కూల్‌లోనే నేను సాహితీవేత్తనయ్యానని ఓ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో ఆయన చేతుల మీద సన్మానించడం నా అదృష్టం! ఇది కూడా విచిత్రంగానే ఉంది.

ఇంజనీరింగ్‌లో చాలా పాఠాల్లో బొమ్మలు గీసి విశదీకరించవలసి వచ్చేది. తప్పదు. నేను బి.హెచ్.పి.వి.లో ఉద్యోగం వచ్చినప్పుడు, డిజైన్స్ డిపార్ట్‌మెంట్‌లో చేరి ఏడు సం॥లు డ్రాయింగ్స్ గీయవలసి వచ్చింది. తర్వాత సేల్స్‌డిపార్ట్‌మెంట్‌లో చేరి నప్పుడు కంపెనీ బ్రోచర్స్ తయారు చేశాను. సలహాలు ఇచ్చాను.

అంతెందుకు నిత్య జీవితంలో ఎవరికైనా అడ్రసు తెలియపర్చాలంటే రూట్ మేప్ చిత్రించి చెప్పడంవల్ల తెలిగ్గా అర్థం అవుతుంది. నేను నిర్మించుకున్న రెండు మేడలు స్వహస్తాలతో ప్లాన్ రూపొందించుకొన్నవే! రంగులు నా అభిరుచి ప్రకారం వేయించుకున్నవే!

---

# " జానపద కళలు "

---

మొత్తము అరువది నాలుగు కళలు ఉన్నాయని మనమందరికీ తెలుసు! అందులో ఐదింటిని "లలిత కళలు" గా గుర్తించారు. అవి కవిత్వం, సంగీతం, చిత్రలేఖనం, శిల్పం, నాట్యం.

మానవుడు తినడానికి తిండి, ధరించడానికి బట్ట - ప్రాథమిక అవసరాలు సమకూర్చుకొన్న తర్వాత మానశిక ఆనందం కోసం కళల పట్ల ఆకర్షితుడు అవుతాడు ! అప్పుడు తాను స్వయంగా కళాసృష్టి చేస్తాడు , (లేదా) కళా ప్రదర్శనల్లో పాల్గొంటాడు !

ఆది మానవుడు నుంచి నేటి మానవుడు వరకు కళాసృష్టి జరుగుతూనే ఉంది !

"ఆదివాసులు" సృష్టించిన చిత్రకళని "ఆదివాసి చిత్రకళ" అన్నారు.

"జానపదులు" జనపదుల కోసం సృష్టించిన చిత్రకళను "జానపద చిత్రకళ" అన్నారు.

జానపదులు ఆలపించిన గీతాలను "జానపద గీతాల" ని,

వారు చేసే నృత్యాన్ని " జానపద నృత్యం" అని,

వారి సంగీతాన్ని "జానపద సంగీతం" అని,

వారి రూపకాలను " జానపద రూపకాల" ని అంటారు.

నాగరికుడు ఆ యా కళలను అనుకరించి, వాటి వలే సృష్టించిన కళలను కూడా "జానపద కళలు " గానే పరిగణిస్తున్నరు.

చిత్రకళ అతి ప్రాచీనమైనది ! అది ఎప్పుడు ప్రారంభించబడింది చెప్పడం కష్టం! ఆదిమానవుడు తాను మాట్లాడేది రాత మూలంగా తెలియపర్చాలనే భావం కలిగిన నాడు కూడా- మొదట అతను వాడింది చిత్రరూప లిపే! అనేక వేల సంవత్సరాల నుంచి , తరతరాలుగా , " జానపద చిత్రకళ " పరంపరగా వస్తున్నది.

# గురు దేవులు శ్రీ చల్లా కోటివీరయ్య



ఆయన 13 ఏప్రియల్ 1932 లో శ్రీమతి గంగమ్మ, శ్రీ మల్లయ్య దంపతులకు నర్సాపురం లో, పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మించారు.

ఆయన కె.వి.చల్లా ; చకోవ్ అనే కుంచపేర్లతో చిత్రాలు గీసేవారు.

ఆయన మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణులయ్యారు.

ఫ్రీహేండ్, పెయింటింగ్, డిజైన్, మొ॥ శిక్షణ పొందారు. హయ్యర్ గ్రేడ్ లో ఆయన ఉత్తీర్ణులైయ్యారు. డిప్లమో ఇన్ ఫైన్ ఆర్ట్స్ పొందారు.

ఆయనకు ఫొటోగ్రఫీలో కూడా పరిచయం ఉంది.

శ్రీ శాలా వెంకట రత్నం, శ్రీ అంకాల వెంకట సుబ్బారావు, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ సి.ఎస్.ఎన్.పట్నాయక్ వద్ద చిత్రకళాభ్యాసము చేశారు.

నాలుగు దశాబ్ధాలు చిత్రకళోపాధ్యాయులుగా పని చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా డ్రాయింగ్ టీచర్స్ అసోసియేషన్ కు కార్యదర్శిగా పని చేసి సేవలందించారు. అంకాల ఆర్ట్స్ అకాడమీ (భీమవరం) కు కార్యదర్శిగా కూడా పని చేసి చిత్రకళ అభివృద్ధికి కృషి చేశారు.

రిటైర్‌మెంట్ తర్వాత భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లాలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

బడిలోనే కాక, బైట కూడా ఎందరో బాల బాలికలకు, యువకులకు చిత్రకళ నేర్పి ప్రయోజకులను చేశారు. 1950 నుంచి భీమవరంలో చకోవ్ ఆర్ట్ సెంటర్ నిర్వహిస్తూ ఎందరినో భావిచిత్రకారులుగా తీర్చిదిద్దారు. సుమారు వంద మందికి జీవనోపాధి కల్పించారు.

పాలకోడేరు ఉన్నత పాఠశాలలో రారాజు విద్యాభ్యాసము చేసినప్పుడు ఆయన చిత్రకళోపాధ్యాయులుగా పని చేశారు. చిత్రకళతో పాటు ఫొటోగ్రఫీ కూడా బోధించారు.

వడ్డాది పాపయ్య, దేవిప్రసాద్ రాయ్ చౌదరి మొ॥ వారు ఆయన అభిమాన చిత్రకారులు. ఆయనకు వాష్ పెయింటింగ్, పాచ్ వర్క్, నైఫ్ వర్క్ ల శైలిలు అంటే బాగా ఇష్టం.

ఆయన వేసిన అనేక చిత్రాలకు అనేక బహుమతులు అందుకోవడమే కాక సత్కారాలు అందుకున్నారు. 1) అంకాల ఆర్ట్స్ అకాడమీ (భీమవరం), 2) 'సంస్కృతి' యంగ్‌యవ్వాయిస్ ఇంటర్ నేషనల్ (హైదరాబాద్), 3) హరివిల్లు ఆర్ట్ అకాడమీ (పాలకొల్లు), 4) కోనసీమ చిత్రకళా పరిషత్ (అమలాపురం) మొ॥ సంస్థలనుంచి బహుమతులు పొందారు.

ఆయన చిత్రాలు కొందరు గృహాలంకరణలో వాడుకోవడమేకాక, ఆర్ట్ గేలరీలలో కూడా ప్రదర్శించడం ఆయన ప్రతిభకు తార్కాణం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Janapada+Kalalu**

* * *